## ఓట్ల కోసం రేవంత్‌రెడ్డి దొంగావతారం

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, అక్టోబర్ 27: ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగే దమ్ము ధైర్యం లేక రేవంత్ అడ్డదారిలో అధికారాన్ని దక్కించుకోవాలని దొంగావతారం ఎత్తినట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నియోకవర్గంలోని బొం రాస్‌పేట మండలంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ సర్పంచ్‌లను కొనుగోలు చేసే ప్రయత్నాన్ని గిరిజన సర్పంచ్‌లు బట్టబయలు చేసి పోలీసులకు పట్టించి రేవంత్‌కు చెంపపెట్టు సమాధానమిచ్చారన్నారు. గతంలో ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకొని బినామీ కంపెనీలు, బ్లాక్‌మెయిల్ దందాలతో కోట్లు గడించి వాటితోనే పీసీసీ పదవిని కొనుగోలు చేశారన్నారు. పీసీసీ పదవికి ఇచ్చిన డబ్బులను రాబట్టుకునేందుకు కాంగ్రెస్ సీట్లు అమ్ముకొని సొమ్ము చేసుకుని వాటి ద్వారా అధికారాన్ని దక్కించుకోవాలనే వక్రబుద్ధితో ఇక్కడ డబ్బులు పంచుతున్నారన్నారు. ఎన్ని ఎత్తుగడలు వేసినా ప్రజ లు నమ్మే పరిస్థితిలో లేరని, ఇప్పటికే ఎవరికి ఓటు వేయాలనేది నిశ్చయించుకున్నారని తెలిపారు. రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డితో పాటు కొడంగల్‌లో ఉన్న దొరలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై బెదిరింపు చర్యలు చేపడుతున్నారని, వారి జోలికి వస్తే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ నాయకుల కొనుగోళ్ల బాగోతం ఫోన్ సంభాషణలు అన్ని రికా ర్డు ఉందని ఎన్నికల కమిషన్‌కు సాక్ష్యాలతో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్‌రావు యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌బాబు, బొంరాస్‌పేట పీఏసీసీఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల నిర్వహణకు సహకరించాలి: కలెక్టర్ శ్రీహర్ష

కోయిలకొండ, అక్టోబర్ 27: ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అందరూ సహ కరించాలని కలెక్టర్ శ్రీహర్ష కోరారు. శుక్రవారం మండలంలోని మనికొండ, మల్కాపూర్, గార్లపాడ్, కొతలాబాద్, సురారం, ఎల్లారెడ్డిపల్లిలో మహబుబ్‌నగర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌తో కలసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. గ్రామంలోని అన్ని పార్టీల వారు ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. అనంతరం బీఎల్వోలతో ఓటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే తెలపాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ రాంచందర్, తాసీల్దార్ భరత్‌గౌడ్,ఎంపీడీవో జయరాం, ఎస్సై విజయభాస్కర్, డీటీ మురళి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చుసి ఓర్వలేకే ప్రతిపక్షాల రభస

మరికల్, అక్టోబర్ 27: మరికల్ మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు రభస చేస్తున్నాయని సివిల్‌సప్లయ్ విజిలెన్స్ మండల కోఆర్డినేటర్ రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని వెంకటపూర్ అభివృద్ధికి కృషి చేసి ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డిని విమర్శించడం తగదన్నారు. వెంకటపూర్‌లో ఎమ్మెల్యే చేసిన ఆభివృద్ధిని చుసి కాంగ్రెస్ నాయకులకు మతి భ్రమించిదన్నారు. గతంలో ఎవరూ చేయని అభివృద్ధి ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి చేశారని మరోసారి ఆయను విమర్శిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి, తీలేరు సింగిల్‌విండో చైర్మన్ రాజేందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, విజయ్, అనంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యారెడ్డి, మణివర్దన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పాల్గొన్నారు.

### మహారాష్ట్రలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



మహారాష్ట్రాలోని అలీబాగ్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దూర్ (కొత్తపల్లి), అక్టోబర్ 27: కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించాలంటూ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ సలీం ఆధ్వర్యంలో శుక్రవారం మహారాష్ట్రలోని అలీబాగ్‌లో కొడంగల్ ప్రజలను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నాయకుడిని గెలిపించుకో వాలని కాంగ్రెస్ వస్తే మనం ఆగంకాక తప్పదన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, వెంకట్‌రాములుగౌడ్, భాస్కర్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, రాములుసేట్, గౌవింద్‌సేట్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన

- ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ఇంటింటి ప్రచారం

నారాయణపేట, అక్టోబర్ 27: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నదని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 1వ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత 60 ఏండ్లలో కాంగ్రెస్ హయాంలో జరగని అభివృద్ధి 9 ఏండ్లల్లో జరిగిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జగదీశ్, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు చంద్రకాంత్, శివరాంరెడ్డి, సరాఫ్‌నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట పట్టణంలో ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

### ఇంటింటికీ సంక్షేమ పథకం

నారాయణపేట టౌన్, అక్టోబర్ 27: పట్టణంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలని 18వ వార్డు కౌన్సిలర్ గురు లింగం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్తీక్ అన్నారు. పట్టణంలోని 7, 12, 18 తదితర వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాజేందర్‌రెడ్డికి ఓటు వేసి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పేట మండలంలో...

నారాయణపేటరూరల్, అక్టోబర్ 27: పేట మండలంలోని కొల్లంపల్లి, వందర్‌గుట్టతండాలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఎస్.రాజేందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేపూరి రాములు, రవీందర్‌గౌడ్, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు కోట్ల జగన్మోహన్‌రెడ్డి, మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు అలీశేర్, సర్పంచులు సాయిరెడ్డి, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.



మరికల్ మండలంలో ప్రచారం చేస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సురేఖారెడ్డి

### కేసీఆర్ బీమాతో భరోసా

మరికల్, అక్టోబర్ 27: ముఖ్యమంత్రి కేసీఆర్ పేద కుటుంబానికి భరోసా కల్పించేందుకే కేసీఆర్ బీమా పథకం ప్రకటించారని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి, మరికల్ సర్పంచ్ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం వారు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మ్యానిపెస్టోపై ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రైతుబీమా కల్పించినట్లే తెల్లరేషన్ కార్డున్న ప్రతి కుటుంబానికి కేసీఆర్ బీమా ఆసరాగా నిలు స్తుందన్నారు. రాబోవు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మరో సారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్, ఉప సర్పంచ్ శివకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, నాయకులు హన్మిరెడ్డి, రామస్వామి, బసంత్, శ్రీనివాసులు, బీఆర్ఎస్ యుత్ మండల అధ్యక్షుడు గొల్ల రాజేశ్‌యాదవ్, మండల కోఆప్షన్ సభ్యులు మతీన్, జగదీశ్, ఉప సర్పంచ్ శివకుమార్, గొల్ల ఆంజనేయులు, కొండారెడ్డి, సుధాకార్‌గౌడ్, మాసన్న, మల్లేశ్, ఎల్.రాములు, సత్తార్, గూప నర్సింహులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడ మండలంలో...

ధన్వాడ, అక్టోబర్ 26 : రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాలు కొనసాగాంలంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. శుక్రవారం మండలంలోని గున్మక్ల, కొండ్రోనిపల్లిగ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మ్యానిపెస్టోపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేట నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుధీర్‌కుమార్‌రావు, నాయకులు రమేశ్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బాలయ్యగౌడ్, బాలరాజు, ప్రతాప్‌రెడ్డి, బాలయ్యగౌడ్, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కౌన్సిలర్ గురులింగం తదితరులు

### దామరగిద్ద మండలంలో...

దామరగిద్ద, అక్టోబర్ 27: మండంలోని కంసాన్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంసాన్‌పల్లి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి గడపగడపకు తిరిగి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎస్. రాజేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాంచందర్‌గౌడ్, మధుకుమార్ గౌడ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మ దహనం



కోస్గిలో కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

కోస్గి, అక్టోబర్ 27 : ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయాభివృద్ధిలో భాగంగా చేపట్టిన రైతు బంధు పథకాన్ని నిలిపి వేయాలంటూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు లేఖరాయడాన్ని నిరసిస్తూ శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు కోస్గి పట్టణంలోని శివాజీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శాసం రామకృష్ణ మాట్లాడుతూ రైతు బంధు నిలిపి వేయాలని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం రైతు కడుపు కొట్టడమేనన్నారు. పెట్టుబడి సాహాయంకింద ఇచ్చే రైతు బంధును నిలిపి వేసేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఏస్ మండల అధ్యక్షుడు హన్మంతు రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, వైస్ ఎంపీపీ సాయిలు, కోస్గి మున్సిపాలిటి అధ్యక్షుడు మ్యకల రాజేశ్ , కౌన్సిలర్ జనార్ధన్ రెడ్డి , బీఆర్ఏస్ నాయకలు రాజశేఖర్ రెడ్డి, బాలరాజ్, వెంకట్‌నర్సింలు, వెంకటయ్య అంజిలయ్య, చంద్రశేఖర్ తదితరలు పాల్గొన్నారు.

### మద్దూర్‌లో...

మద్దూర్ (కొత్తపల్లి) అక్టోబర్ 27: రైతు బంధను నిలిపి వేయాలని ఎన్నిక కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లిచౌరస్తా , మద్దూర్ పాతబస్టాండ్ చౌరస్తాలో కాంగెస్ నాయకుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మద్దూర్‌లో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్‌నాయకులు